Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 20 పేజీలు 8 వెల : 5 ఆదివారం 06 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి

అమరావతి: రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు.

స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హొటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని నారాయణ స్పష్టం చేశారు.

**సీఆర్‌డీఏ నిర్ణయాలు**

రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్‌ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం

అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హొటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్‌డీఏ ప్రతిపాదనకు అథారిటీ ఆమోదం

మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదంఅమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతివచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనాభూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం సీబీఐ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల భూ కేటాయింపులకు ఆమోదంరాజధానిలోని ఈ–15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం .



## ఎపిలో నరకాసుర పాలన జరుగుతోంది

**రోజూ ఎక్కడో ఓ చోట వైసిపి నేతల హత్యలు**

**వల్లభనేని వంశీని పరామర్శించిన పేర్నినాని, కొడాలి నాని**

విజయవాడ టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యా యత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిఆరోపించారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిందని చెప్పారు. వైయస్ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని,

ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వరరావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు.

టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు మీద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడింది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని నిలదీశారు. కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ ఇటీవల జైలు నుంచి బెయిల్ పై విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఉన్న ఓ వైసీపీ నేత ఇంట్లో వంశీని మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినాని ఆత్మీయంగా కలిసి పరామర్శించారు. అలాగే, వంశీ ఆరోగ్యంపై ఇరువురు నేతలు అడిగి తెలుసుకున్నారు. అయితే, వల్లభనేని వంశీ, కొడాలి నాని, పేర్నినాని మధ్య కొంతసేపు పలు అంశాలపై చర్చలు జరిగాయి. వంశీతో పాటు–, అన్ని కేసుల్లో అరెస్టయిన ఆయన అనుచరులను కూడా కొడాలి నాని పరామర్శించారు. ఈ ఉదయం కోర్టు విధించిన షరతుల మేరకు గుడివాడ, గన్నవరం పోలీస్ స్టేషన్లలో కొడాలి నాని, వల్లభనేని వంశీ సంతకాలు చేశారు.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు



2లో..

**గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు**

**బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు**

**మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ**

## రాజాసింగ్‌ను వదిలించుకునేందకు సిద్ధం



2లో..

**ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన**

**త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం**



## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

**స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ**

యాదగరిగుట్ట: తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

**మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం**

హైదరాబాద్: కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ–హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.



# రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు సిద్ధం

**హైదరాబాద్:** పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు– తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు– తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు– సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు– తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్య నేతలంతా ఉన్నట్టు– చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు– తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు– అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

సిమ్లా:హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు– సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

హైదరాబాద్: భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు.

హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు.

రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు.

# సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త



హైదరాబాద్: చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్–2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల

విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ–లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు–గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం

కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం..



భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో కురిసిన వానతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వాన నీరు చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

హైదరాబాద్: ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వడంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడం తో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని...

ఎంతోమంది ఊబిలో కూరుకు పోతు న్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

హైదరాబాద్: ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు– చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన

రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు– తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి జూలై5న రచయిత జయంతి

విజయవాడ: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల

కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి

ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

## వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు



భోపాల్: దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు–ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి.

ఉత్తేజిత దినపత్రిక



# టిటిడిలో నిర్మాణంలో ఉన్న భవనాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి - టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు

### అలిపిరి టోల్ గేట్ విస్తరణకు చర్యలు

### మార్కెటింగ్ గోడౌన్ లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 05.**



శ్రీవారి భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న భవనాలను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలసి శనివారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ టిటిడిలో జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుని నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుత్తేదారులలో అలసత్వం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదిక సమర్పించాలని కోరారు. టిటిడిలో దళారి వ్యవస్థ, నకిలి టికెట్ల పేరుతో సేవల టికెట్ల అమ్మకాలు, అవినీతిపై మరింత నిఘా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు మరింత నాణ్యంగా, వేగంగా సేవలు అందించేందుకు అలిపిరి టోల్ గేట్ ప్లాజా వద్ద చెకింగ్ పాయింట్ విస్తరణ, లేటెస్ట్ కెమెరాల ఏర్పాటు, వాహనాలు, లగేజీ స్కానింగ్ యంత్రాలు, సెక్యూరిటీ పెంచే అంశం తదితర అంశాలపై టిటిడి సెక్యూరిటీ, ఇంజనీరింగ్, ఐటీ అధికారులు అంతర్జాతీయ విమానాశ్రయాలలో సౌకర్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. భక్తులకు మరింత సౌకర్యవంతంగా, పరిశుభ్రంగా, ఆధునిక సౌకర్యాలతో కళ్యాణ కట్ట కొరకు ఎంపిక చేసిన ప్రాంతంలో ప్రయోగాత్మకంగా నిర్మాణం చేపట్టి దశలవారీగా విస్తరణ చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు నిల్వ వుంచే వంటసామాగ్రి కోసం మార్కెటింగ్ గోడౌన్ లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా అలిపిరి భూదేవి కాంప్లెస్ లో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం, శ్రీ కపిలతీర్థం, నారాయణవనంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి ఆలయం, అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయం, తిరుమలలోని పాపవినాసం, శిలాతోరణం ప్రాంతాలలో వేగంగా అభివృద్ధి

కార్యక్రమాలను

పూర్తి చేయాలని ఆదేశించారు. నవీ ముంబై, బాంద్రా, యానం, అనంతవరం, ఉల్లందూర్ పేట తదితర ప్రాంతాలలో ఆలయాల నిర్మాణాలపై తాజా పరిస్థితిని నివేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ కె.వి. మురళీకృష్ణ, ఎఫ్.ఏ అండ్ సీఏవో శ్రీ ఓ. బాలాజీ, శ్రీ టివి సత్యనారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య

### పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గిత్త జయసూర్య

### నియోజకవర్గంలో అధికారులు ప్రతిష్టాత్మకంగా పి4 అమలు చేయాలి..

### నియోజకవర్గంలో ఎమ్మెల్యే చైర్మన్ గా కమిటీ. స్పెషలాఫీసర్ నాగరాజు అధ్యక్షతన పి4 సమావేశం.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 5 :**



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయాలని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని నందికొట్కూరులో అల్వాల సత్రంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన నంద్యాల జిల్లా హార్టికల్చర్ అధికారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల అధికారులతో పాటు చైర్మన్ గా ఎమ్మెల్యే వ్యవహరిస్తూ ఓ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలో జిల్లా ఇన్చార్జి మంత్రి,ఎంపీ , చైర్మన్ ,మండల స్థాయి అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు , కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయవలసిన బాధ్యత కమిటీ పై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా ఉప ముఖ్యమంత్రి రాష్ట్రస్థాయి కమిటీకి నాయకత్వం వహిస్తారన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో 15 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించి దత్తత తీసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి 4 అమలు కు రెండు కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా ఒకటి పర్యవేక్షణకు రెండవది అమలుకు నియోజకవర్గ జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉందిగా ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. రాష్ట్రస్థాయిలో 15 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడంతో పాటు ఒక లక్ష మార్గదర్శకులను గుర్తించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పి 4 పథకం వల్ల సంక్షేమ పథకాల లో కోత ఉండదని సంక్షేమానికి అదనము అన్నారు. పి4 పథకం పై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈరోజు పి 4 స్వర్ణాంధ్ర తొలి సమావేశం కావడం ఎంతో గర్వకారణం అన్నారు. బంగారు కుటుంబాలకు ఎప్పటికప్పుడు గైడెన్స్ ఇస్తూ మార్గదర్శకులు బాధ్యత తీసుకో వలసి ఉందని ఆయన అన్నారు

. పి 4 అమలులో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుందని అందుకు నియోజకవర్గ స్థాయిలో కమిటీ కూడా ముందుండి పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకోవడంలో విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈసమావేశంలో స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి టిడిపి మండల కన్వీనర్లు ఖాతా రమేశ్వర్ రెడ్డి ,పలుచా ని మహేశ్వర్ రెడ్డి ,ఆరు మండలాల తాసిల్దార్లు శ్రీనివాసులు, శ్రీనివాసులు ,చంద్రశేఖర్ నాయక్,శివరాముడు సుభద్రమ్మ లతోపాటు నందికొట్కూర్ మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ తో పాటు నందికొట్కూర్ ,మిడుతూరు ,పగి డ్యాల ,జూపాడు బంగ్లా ,పాములపాడు ,కొత్తపల్లి ఎంపీడీఓ లు ,ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి, గృహ నిర్మాణం, విద్య ,వైద్యం, వ్యవసాయ, ఆర్డబ్ల్యూఎస్ ,పంచాయతీరాజ్ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాళ్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తున్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ద కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్మలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు. చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు.

# కర్నూలు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా మహబూబ్ బేగ్ గారికి 14వార్డు కార్యకర్తలు సన్మానం చేసినారు

**ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు, జూలై 5, 2025**



: కర్నూలు జిల్లాYsrcp మైనార్టీ ఉపాధ్యక్షులుగా మహబూబ్ బేగ్ ఎన్నికైన సందర్భంగా మహబూబ్ బేగ్ గారి నివాసంలో 14వార్డు కార్యకర్తలు సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ జిలాని మునిస్వామి బాబు నాగప్ప ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన్ను సత్కరించి, ఈ సాధనకు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# టిడిపి పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : మండల కన్వీనర్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 5**



తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని సి.బెళగల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామం నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 6,7బూత్ నంబర్ లో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి పాలనలో చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు నుంచి ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు, కుష్టి వ్యాధిగ్రస్తులకు 6000, దివ్యాంగులకు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, అలాగే తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13 వేల రూపాయలు అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం ఈనెల చివరిలోపు విడుదల చేసి రైతులకు ఇచ్చిన అతను నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్, గోపాల్ రెడ్డి, సయ్యద్ బాషా, గంగన్న, ఆంజనేయులు చినబాబు బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ పోలీసులు నీలి షికారి పేటలో దాడులు

**నంద్యాలఉత్తేజిత న్యూస్ జూలై 5**



జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సూచనల మేరకు, నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు ఆధ్వర్యంలో నవోదయ 2.%ా% కార్యక్రమంలో భాగంగా శనివారం నందికొట్కూరు పట్టణంలోని నీలిషికారి కాలనీలో దాడులు నిర్వహించడం జరిగింది.

ఈ దాడులలో షికారి ముకింద్ర అనే వ్యక్తిని అరెస్ట్ చేసి 30 లీటర్ల నాటుసారా సీజ్ చేసి, 300 లీటర్ల బెల్లము ఊట ధ్వంసం చేయడం జరిగింది. అతని మీద కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం నాటుసారా తయారీ చేయడం, అమ్మడం వంటి కార్యకలాపాలు మానివేయడం కోసం పునరావాసం కల్పించే కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు మెప్మా సి.ఎం.ఎం శాంతకుమారి ఆధ్వర్యంలో నీలిషికారి పేటలో పొదుపు సంఘంలను కలిసి లోన్ ఇప్పించేందుకు ఉన్న అవకాశాలు మీద చర్చించడం జరిగింది. అనంతరం నందికొట్కూరు సహకార బ్యాంక్ మేనేజర్ నాగరాజు ను కలిసి ఒక సంఘానికి లోన్ ఇప్పించేందుకు అధిక మొత్తము లోన్ ఇప్పించే విధంగా మాట్లాడంతో వారు సానుకూలంగా స్పందించడం జరిగినట్లు మీడియాకు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎస్.ఐ జఫరుల్లా, హెడ్ కానిస్టేబుళ్ళు శంకర్ నాయక్, కృపవర కుమారి, కానిస్టేబుళ్లు సుధీర్ కుమార్, మధుసూదన్ ప్రసాద్, శ్వేతారాణి, రమిజాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం లో టిడిపి నాయకులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 5 :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నందికొట్కూరు నియోజవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా.. విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు .రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో అమలైన సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. సూపర్ 6 హామీల అమలు, కీలక పథకాలు ప్రాజెక్టుల పురోగతి చేసిన అభివృద్ధి తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ సుమలత, వార్డు ఇంచార్జ్ డాక్టర్ ది శెట్టి శ్రీనివాసులు, 29వ వార్డు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, లాయర్ జాకీర్ అబ్దుల్లా మహిళా నాయకురాలు అనురాధ మీనాక్షి క్లస్టర్ ఇంచార్జ్ ముర్తుజావలి టిడిపి నాయకులు కె రవికుమార్ శేఖర్ రెడ్డి షణ్ముఖ మరియు బాలు సాయి కృష్ణ దేశెట్టి వెంకటరమణ చిలుక పుల్లమ్మ ఎల్ వరలక్ష్మి యూనిట్ ఇన్చార్జులు కార్యకర్తలు మండల అధికారులుతదితరులు పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక

# కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్రము




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 5 శనివారము పట్టణంలో సిపిఐ కార్యాలయంలో నందు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మాగురుడు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్ ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, నూతన రోడ్డు రవాణా చట్టాన్ని రద్దు చేయాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బోడనిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులకు పెండింగులున్న క్లైమ్సుకు డబ్బులు విడుదల చేయాలని అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఆశ అంగన్వాడి,మధ్యాహ్నం భోజనం పథకం,స్కూలు ఆయాలకు కనీస వేతనం 26000 అ మలు చేసి, కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించి కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఈనెల 9వ తేదీ న కేంద్ర కార్మిక యి సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉన్నటువంటి ఏఐటీయూసీ నాయకులు మిగతా కార్మిక సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా 9వ తేదీన పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శనలను విజయవంతం చేయాలని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర, ఎల్లప్ప, మల్లికార్జున గౌడ్, నరసింహులు,బాషా,శివ తదితరులు పాల్గొన్నారు

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలనీ విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా, విద్యుత్ ఏడికి వినతి: సిపిఐ

### సీపీఐ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 5 శనివారము సిపిఐ ఆధ్వర్యంలో శనివారం రోజున విద్యుత్ కార్యాలయం ముందు ధర్నాకర్ కం చేపడం జరిగింది. లిఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ పాల్గొని మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమే.గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. ఆదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25ఏళ్ల పాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష గాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలనిబీ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ పెనుభారాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ నిరసన కార్యక్రమంలో గోనెగండ్ల సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు, నాయకులు బజారి,దాదావలి జబ్బర్, తిమ్మ గురుడు,వీరేష్, విజేంద్ర, కాజా,దుర్గప్ప,జీవన్,నర్సింలు, వీరాంజిగౌడ్,గోపాల్,ఎల్లప్ప, సుంకన్న,విష్ణు,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు

# సర్వ శిక్ష అభియాన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు : జులై 5 శనివారము

సర్వ శిక్ష అభియాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు, ఎస్ ఎస్ ఎ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈ రంగన్న గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటి ఆధ్వర్యంలో సర్వ శిక్ష అభియాన్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సంస్థలు సర్వ శిక్ష అభియాన్ నందు కీలకపాత్ర వహిస్తూ పనిచేస్తున్న సర్వ శిక్ష అభియాన్ కార్మికుల వేతనాలు కేవలం 17 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది కానీ వీరు రెగ్యులర్ ఉద్యోగుల తో పాటు సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాల్లో అసమానతలు ఉన్నాయని అందుకు వీరిని రెగ్యులర్ చేయాలని అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని పిఎఫ్ పిఎఫ్ ఈఎస్ఐ మెడికల్ సెలవులు వారసత్వ హక్కు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగంలో అనేక పనులు చేస్తున్నారని వీరికి డి ఏ లు గాని ఇంక్రిమెంట్లు గానీ కరువు బత్యం ఇవ్వటం లేదని తెలిపారు అనంతరం దేశవ్యాప్త సమ్మె పోస్టర్లు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నాగరాజు విజయ్ శ్యామ్ జయన్న జయరాముడు కాద్రి రాజు శ్యామల జ్యోతి అనురాధ శోభ రాణి రమీజా వసుంధర రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గొనెగండ్ల మండలానికి చెందిన షైక్ భగిలి ఉస్మాన్ సాహెబ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శిగా నియామకం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి గోనెగండ్ల జులై 5 శనివారము**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శిగా గొనెగండ్ల మండల కేంద్రానికి చెందిన సీనియర్ పార్టీ కార్యకర్త, ప్రజాసేవకుడు శ్రీ షైక్ భగిలి ఉస్మాన్ సాహెబ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన విడుదలైంది. ఈ నియామకం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి పర్యవేక్షణలో, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి మార్గదర్శనంలో, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి సూచనలతో, జిల్లా కార్యదర్శి శ్రీ టి.కె. బందేనవాజ్ గారి సహకారంతో చేపట్టబడింది

ఇప్పటికే మండల స్థాయిలో పలు బాధ్యతల్ని నిర్వర్తించిన ఉస్మాన్ సాహెబ్ , పార్టీకి వ్యూహాత్మకంగా మద్దతు కల్పిస్తూ, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే కార్యకలాపాలను నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వాణిజ్య రంగంలో అనుభవం, ప్రజలతో మంచి సంబంధాలు, విశ్వసనీయత వంటి అంశాలు ఈ పదవికి ఆయనను అర్హులుగా నిలిపాయి. ఈ సందర్భంగా ఉస్మాన్ సాహెబ్ మాట్లాడుతూ "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నా జీవితాన్ని మలిచింది. నాపై ఈ స్థాయి నమ్మకం ఉంచిన పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారికి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారికి, జిల్లా కార్యదర్శి శ్రీ టి.కె. బందేనవాజ్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం-ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల: ఉత్తేజిత ప్రతినిధి:**



రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వం ధ్యేయమని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని బుగ్గానపల్లె, బుగానపల్లె తాండ,సిమెంట్ నగర్ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,కూటమి నాయకులు సందర్శించి ఇంటింటి పర్యటన చేపట్టారు.కాలనీలలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిమెంట్ నగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బేతంచర్ల మండలానికి త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చూస్తామని అలాగే గత ప్రభుత్వంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము యాజమాన్యంతో మాట్లాడి మళ్లీ పున:ప్రారంభించమన్నారు.అలాగే మండలానికి జల జీవన్ మిషన్ అమృ2.0 రోడ్ల అభివృద్ధి కొరకు 200 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు.అనంతరం బేతంచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను తనకి నిర్వహించారు.కాన్పుల వార్డులోని గర్భిణులను బాలింతలను వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు సక్రమంగా అందేలాగా చూడాలని డాక్టర్లకు సూచించారు.కార్యక్రమంలోనాయకులు ఎల్లనాగయ్య,బుగ్గన ప్రసన్న లక్ష్మి,పోలూరు రాఘవరెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,పాల శేఖర్,గ్రామాల నాయకులుసతీష్ ,శ్రీధర్,సుమంత్, చంద్ర,బాలాజీ చిన్నరాముడు, వాసు,సుభాన్, సురేష్,రాజేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 22న కర్నూలు జిల్లా లో జరగబోయే డిఈఎఫ్ "దివ్యాంగుల సాధికారత ఫోరం" ఆవిర్భావ సభ ను జయప్రదం చేయండి.!

రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బి సి నాగరాజు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జులై 5 శనివారము పట్టణంలోని మండల ఆఫీసు ఆవరణలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ నిన్న విజయవాడ లోని ప్రెస్ క్లబ్ లో "టిడిపి దివ్యాంగుల విభాగం" రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలా జోగిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీఏ కూటమికి "దివ్యాంగుల ధన్యవాద సదస్సు" ను నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల సమాఖ్య ముఖ్య హాజరు కావడం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బి సి నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నడం జరిగిందని ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల ఐక్య సంఘాల వేదిక గౌరవాధ్యక్షులు గా మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు గారిని ఎన్నుకోవడం జరిగిందని అదేవిధంగా ఈ నెల మంగళవారం 22వ తేదీన "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం" లో జరగబోయే "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొంటున్నారని మరియు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల ముఖ్య నాయకులు అలాగే జిల్లాలోని అందరూ దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ మీటింగ్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 05.**



జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దుజూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం ఘనంగా జరగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ కారణంగా ఈ రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. జూలై 14, 15వ తేదిల్లో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలియజేయడమైనది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించవలసినదిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.

# శ్రీ కోన వెంకటేశ్వరుడు ప్రత్యేక పూజలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 5**



సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతి పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అగ్ని ప్రమాదాల నివారణ అప్రమత్తతతోనే సాధ్యం.

తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష. నగరపాలక కమిషనర్ మౌర్య గారితో కలిసి అధికారులు, షాపు నిర్వాహకులతో సమావేశం.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 05.**



అగ్ని ప్రమాదాల నివారణ అప్రమత్తంగా ఉండటం తోనే సాధ్యం అవుతుందని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. గోవిందరాజుల ఆలయం సన్నిది వీధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో మేయర్ డా శిరీష నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య గారితో కలిసి విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ అధికారులు మరియు షాపు నిర్వాహకులతో సంస్థ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి నగరం ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన నగరం అని.. నిత్యం శ్రీవారి భక్తులు సందర్శించే ఆలయాలు నగరంలో ఉన్నందున తిరుపతి నగర ప్రజలకు, శ్రీవారి భక్తులకు షాపు లో పనిచేసే కార్మికుల భద్రత రీత్యా అందరూ నిబంధనలు పాటిస్తూ అగ్ని ప్రమాదాలను నివారించాలని తెలిపారు. నగర ప్రాదాన్యత గొప్పగా ఉన్నా ప్రణాళిక లోపం కారణంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సినిమా దియేటర్లు కేంద్రీకరించి ఉన్నాయి. ఈ కారణంగా ప్రజలు ఒకే చోట గుమి కూడి ఉంటారు. విపత్తులు, అగ్ని ప్రమాదాలు జరిగితే నష్టం తీవ్రంగా ఉంటుంది.. అందుకే అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడటం అందుకుగాను అందరూ నిబంధనలను పాటించడం ఒక్కటే పరిష్కారం అన్నారు. ఈ మధ్య గోవిందరాజుల ఆలయం సన్నిది వీధిలో జరిగిన ప్రమాదాన్ని నేను పరిశీలించాను. ఆందోళన కలిగించే పరిస్థితులు కనిపిస్తుంది. గతంలో కూడా ఇదే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది వాటి నుంచి మనం ఏమి నేర్చుకున్నాము ఆత్మపరిశీలన చేసుకోవాలి. నాకు ప్రధానంగా అర్థం అవుతుంది ఏమిటంటే విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ నిబంధనలు పాటించకపోవడం, షాపులు ఒకే చోట కేంద్రీకరించి ఉండటంతో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు నివారణకు తగిన ప్రాథమిక ఏర్పాట్లు చేసుకోకుండా ఉండటం కనిపిస్తుంది. జిల్లా విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ తో నగర పాలక సంస్థ విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ సమన్వయం చేసుకుని షాపు నిర్వాహకులకు చైతన్యం కల్పించాలి. నగరంలో విస్తృతంగా తనికీలు నిర్వహించాలి. కనీసం గ్రూప్ షాపులు అందరూ కలిసి కనీస ప్రమాద నివారణ ఏర్పాట్లు చేసుకునేలా చూడాలి. నగరపాలక సంస్థ నుంచి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నగర పాలక సంస్థ నుంచి చైతన్యం కల్పించి తగిన సహకారం అందిస్తామని తదనంతరం నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ అమరయ్య, ఎస్.ఈ శ్యామసుందర్,డి.సి.పి ఖాన్, రెవెన్యూ అధికారులు

సేతు మాధవ్,రవి, ఆరోగ్యాధికారి యువ అన్వేష్, జిల్లా,నగరపాలక సంస్థ విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ అధికారులు శ్రీనివాస రావు, నగరంలోని షాపు నిర్వాహకులకు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# రూ.40 వేల ఖరీదైన ఇంజెక్షన్ ఉచితంగా..

## ఈ ఒక్క డోస్‌తో ప్రాణాలు నిలబడతాయి

మదనపల్లి: గుండెపోటు బాధితుల ప్రాణాలను కాపాడేందుకు టెనెక్టిప్లేస్ సూది మందును ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ ఇంజెక్షన్ ద్వారా చాలా మంది ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. గుండెపోటు వచ్చిన వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే, ఈ సూది మందు ఇచ్చి ప్రాణాలు కాపాడుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ ఆసుపత్రుల్లో ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ రోజుల్లో గుండె జబ్బు బాధితులు వయస్సుతో సంబంధం లేకుండా పెరుగుతున్నారు. అంతే కాకుండా.. ఎక్కువ మంది చనిపోతున్నారు. సకాలంలో ఆసుపత్రికి తీసుకెళ్లకపోవడం, తీసుకెళ్లినా.. సరైన వైద్యం అందకవడం వల్ల అనర్థాలు జరుగుతున్నాయి. కానీ, టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్‌తో ప్రాణాలు కాపాడుకోవచ్చు. ఇప్పటికీ చాలా మంది ఈ సూది మందుతో ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడ్డారు. మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఈ ఔషధాన్ని ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

గుండెపోటుతో చాలా మంది మృత్యువాత పడుతున్నారు. గుండెపోటు చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరికి వస్తోంది. సకాలంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో ఆసుపత్రికి తీసుకుపోతే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుంది. కానీ, అప్పటి వరకు ప్రాణాలు నిలబెట్టే అత్యంత ఖరీదైన సూది మందును ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఈ, విషయం తెలయక పోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కాపాడుకోలేకపోతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో ఈ ఇంజక్షన్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇప్పటికే పలు సీహెచ్‌సీలకు తరలించి, స్టాక్ అందుబాటులో ఉంచారు. దీని పేరు టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్. దీని ధర 25వేల నుంచి 40 వేల రూపాయలకు వరకు ఉంటుంది. ఇంత ఖరీదైన సూది మందును ప్రభుత్వం గుండె జబ్బు రోగుల కోసం అందుబాటులో ఉంచడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడుకున్నారు. మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే వరకు ఈ సూదిని ఇచ్చి ప్రాణప్రాయ స్థితి నుంచి బయటపడవచ్చు. అందుకోసం గుండెపోటు వచ్చినప్పుడు సకాలంలో కుటుంబ సభ్యులు స్పందించి ఆసుపత్రికి తీసుకురావాలి.



ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఓ వ్యక్తికి ఛాతిలో నొప్పి వచ్చింది. గమనించిన కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిశీలించిన వైద్యులు ఆ వ్యక్తికి ఈసీజీ, 2డీ ఎకో తీశారు. దీంతో గండె జబ్బు వచ్చినట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యుల అనుమతితో టెనెక్టిప్లెస్ సూది మందును ఛాతిలో ఇచ్చారు. ఆయన తేరుకున్నాక.. తిరుపతికి తరలించి మెరుగైన చికిత్స అందించారు. దీంతో ప్రాణాప్రాయ స్థితి నుంచి బయటపడి ప్రాణాలు కాపాడుకున్నారు. గుండెపోటుతో ఎవరైనా సకాలంలో ఆసుపత్రికి వస్తే టెనెక్టిప్లెస్ సూది మందుతో ప్రాణాలు కాపాడొచ్చు. గుండె సమస్య ఉన్నవారికి వైద్యుల సలహా, కుటుంబ సభ్యుల సమ్మతితో ఈ మందును ఇస్తారు. గుండెపోటు బాధితులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఇంత మంచి సేవలను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తే.. చాలా మంది ప్రాణాలు కాపాడుకుంటారు కదా..!

# పహల్గాం ఉగ్రదాడి ఎఫెక్ట్.. కరాచీ బేకరిపై దాడి..

విశాఖపట్నం: పహల్గాం ఉగ్రదాడి భారతీయులను తీవ్రంగా కలచి వేసింది. ఈ ఘటనలో సుమారు 26 మంది పర్యాటకులు చనిపోయారు. సామాన్యులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, ప్రపంచ దేశాలు సైతం ఈ దాడిని ఖండిస్తున్నాయి. ఇక ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. ఇరు దేశాల సరిహద్దుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థానీయులను దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో విశాఖపట్నంలోని కరాచీ బేకరిపై దాడి చేశారు. ఎందుకంటే..

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని కరాచీ నగరం పేరుతో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంలో ఉన్న కరాచీ బేకరి పేరును మార్చాలని హిందూ జన జాగరణ సమితీ డిమాండ్ చేసింది. అంతేకాక ఈ గ్రూపుకు చెందిన కొందరు కార్యకర్తలు కరాచీ బేకరి వద్ద ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. వాటిలో కరాచీ పేరు తొలగించి భారత్‌ను గౌరవించాలనే నినాదాలు ఉన్నాయి. జాతీయ జెండాలతో జాగరణ సమితి కార్యకర్తలు ఈ నిరసన చేపట్టారు. దాంతో ఆ ప్రాంతంలో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ తర్వాత నిరసనకారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

ఇప్పటివరకూ భారత్-పాక్ మధ్య ఎన్ని విభేదాలున్నా, ఎంత ఉద్రిక్త పరిస్థితులు వచ్చినా సరే.. కరాచీ బేకరి పేరు మార్చాలనే డిమాండ్ మాత్రం ఎక్కడా వినిపించలేదు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడి తర్వాత పరిస్థితి మారింది. కరాచీ బేకరి పేరుపై హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనలు చేపట్టడం సంచలనంగా మారింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అయితే నిరసన శాంతియుతంగానే సాగడంతో పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై పరిమితంగా అయినా సరే దాడి చేసేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులతోనూ సమావేశమ య్యారు. అలానే కార్యదర్శితోనూ భేటీ అయ్యారు. పాకిస్తాన్ పై యుద్ధసన్నద్ధతను వారితో చర్చించారు.

# ఎమ్మెల్యేకు కొద్దిలో తప్పిన ప్రమాదం..

ఆంధ్రప్రదేశ్: ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కొద్దిలో ప్రమాదం తప్పింది. భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఎంఎస్ఎంఈ పార్కుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే శంకుస్థాపన సమయంలో అక్కడ ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయింది. అదృష్టవశాత్తూ వేదికపై ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఏమీ కాలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్టేజి మీదకు ఒక్కసారిగా ఎక్కువమంది చేరుకోవటంతో ఈ ప్రమాదం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నంలో ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన సమయంలో అనుకోని ఘటన జరిగింది. భీమిలిలోని పద్మనాభంలో ఎంఎస్ఎంఈ పార్కుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అయితే ఈ శంకుస్థాపన అనంతరం అనుకోని ఘటన చోటు చేసుకుంది. శంకుస్థాపన సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక కూలిపోయింది. దీంతో కార్యక్రమానికి హాజరైన టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. ఈ పరిణామంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి

ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో పాటుగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే శంకుస్థాపన సమయంలో వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వేదికపై ఉన్నవాళ్లు ఆందోళనకు గురయ్యారు. నేతలందరూ కూడా ఒకేసారి వేదిక ముందుకు రావటంతో ఈ ప్రమాదం జరిగింది. సామర్థ్యానికి మించి వేదికపైకి చేరుకోవటంతో వేదిక కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఎలాంటి గాయాలు కాలేదు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్. గంటా శ్రీనివాసరావు ఉన్నవైపు కాకుండా చివరలో వేదిక కుప్పకూలింది. దీంతో అలర్ట్ అయిన మంత్రి, ఎమ్మెల్యే వెంటనే కిందకు దిగేశారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కార్యక్రమం పూర్తి చేశారు. అయితే వేదిక మీదకు ఒక్కసారిగా ఎక్కువ మంది చేరుకోవటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.



పద్మనాభం మండలం కృష్ణాపురంలో ఈ ఎంఎస్ఎఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు కానున్న మొదటి ఎంఎస్ఎంఈ పార్కు ఇదే కావటం విశేషం. మొదటి దశలో 21.72 ఎకరాల్లో 163 ప్లాట్లుగా విభజించారు. మౌలిక సౌకర్యాలకు రూ.12.40 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే వేలాది మంది గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి లభిస్తుందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శంకుస్థాపన పూర్తైన అనంతరం పాండ్రంగి బ్రిడ్జి పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు.



# జూన్ 1 నుంచి విమాన సేవలు

ఆంధ్రప్రదేశ్: జూన్ 1వ తేదీన విజయవాడ నుంచి విశాఖకు నూతనంగా విమాన సర్వీసు ప్రారంభం కానుంది. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం విజయవాడ నుంచి విశాఖపట్టణం వెళ్లి, తిరిగి విజయవాడకు చేరుకునే ఈ సర్వీసును ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడపనున్నారు. ఈ విమాన సేవలు సాధారణ ప్రయాణికులతోపాటు వ్యాపార వర్గాల వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు.

విశాఖపట్టణాన్ని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో విజయవాడ, విశాఖ మధ్య రాకపోకలు ఎక్కువగా సాగుతాయి. కానీ, దూరం ఎక్కువగా ఉండటం వల్ల రోడ్డు మార్గంలో వెళ్లాలంటే చాలా సమయం పడుతోంది. విశాఖ నుంచి నేరుగా విమాన సేవలు అందుబాటులో లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నుంచి విశాఖపట్టణానికి నూతన విమాన సేవలు అందించేందుకు కేంద్రం పౌర విమానయాన శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. కానీ, అందులో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. ఇక నుంచి నేరుగా విశాఖపట్టణానికి వెళ్లేలా విమాన సర్వీసు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జూన్ 1వ తేదీ నుంచి విజయవాడ నుంచి విశాఖకు నూతన విమాన సర్వీసును ప్రారంభించనున్నట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం నాడు ప్రకటించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం 7గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరి, 8 గంటల 25 నిమిషాలకు విశాఖపట్టణం చేరుకుంటుందని తెలిపారు. తిరిగి ఉదయం 8 గంట 45 నిమిషాలు విశాఖపట్టణ నుంచి బయలుదేరి 9 గంటల 45 నిమిషాలకు విజయవాడకు చేరుకుంటుంది.

ఈ నూతన విమాన సర్వీసుతో విజయవాడ నుంచి విశాఖకు వెళ్లే ప్రయాణికులకు సులభతరమైంది. ఇంతకు ముందు చెన్నై నుంచి విశాఖకు వెళ్లే విమాన సర్వీసు మాత్రమే అంటుబాటులో ఉండేది. అది, చెన్నై నుంచి ఉదయం 8 గంటల 5 నిమిషాలకు విజయవాడకు వచ్చి, 8 గంటల 45 నిమిషాలకు విశాఖకు బయలుదేరేది. కానీ, చెన్నై నుంచి విమానంలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల చాలా మంది హైదరాబాద్ మీదుగా విశాఖకు చేరుకునేవారు. ఇప్పుడు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి. విజయవాడ నుంచి ఉదయం విశాఖకు వెళ్లి పనులు చూసుకొని రాత్రికి అందుబాటులో ఉండే విమానాల్లో తిరిగి విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ నుంచి విశాఖకు ఉదయం వేళల్లో విమాన సర్వీసును పునరుద్ధరిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. జూన్ 1వ తేదీ నుంచి ఇండిగో సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్న పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ ప్రయాణికులతో పాటు వ్యాపార వర్గాల వారికి ఉపయోగకరంగా ఉండే ఈ సర్వీసు మాదిరిగానే మరిన్ని విమాన సర్వీసులు పెడతారని ఆశిస్తున్నట్టు గంటా శ్రీనివాస రావు ట్వీట్ చేశారు.

# యువతకు ఉచితంగా ఒరాకిల్ క్లౌడ్ ట్రైనింగ్.



ఆంధ్రప్రదేశ్: అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం.. నిరుద్యోగ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో కూడా యువతకు పెద్దగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుంది. దానిలో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని.. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనకు అవకాశం కల్పిస్తోంది. ఇక తాజాగా ఏపీ ప్రభుత్వం ఒరాకిల్, ష్నైడర్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిలో భాగంగా యువతకు ఉచితంగా ఒరాకిల్ క్లౌడ్ ట్రైనింగ్ ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీలో యువతకు శిక్షణనిచ్చేందుకు ఒరాకిల్ కంపెనీతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం చేసుకుంది. ఈమేరకు మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో సోమవారం నాడు.. ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ఎంపికచేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్‌స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది. మహిళలు, ఆర్థికంగా వెనకబడిన వర్గాల యువతకు ఒరాకిల్ క్లౌడ్ నైపుణ్యాలు అందించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం.

దీనిలో భాగంగా మొదటి సంవత్సరం లక్ష, రెండు, మూడు సంవత్సరాల్లో.. ఒక్కో ఏడాదికి లక్షన్నర మంది చొప్పున మొత్తం 3 ఏళ్లలో 4 లక్షల మందికి ఒరాకిల్ మైలెర్న్ డిజిటల్ ప్లాట్‌ఫాంలో శిక్షణనిస్తారు. ఇందుకోసం అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫ్రీగానే ట్రైనింగ్ ఇస్తారు. ఇక ఒరాకిల్ అందించే సేవల కోసం ఏపీఎస్ఎస్‌డీసీ ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించనుంది.

ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనం, నిర్మాణ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ష్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీతో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన యువతను తయారు చేయడమే ఈ ఒప్పందం ముఖ్య లక్ష్యం. దీనిలో భాగంగా 2027 మార్చి వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, న్యాక్ శిక్షణ కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తారు. పరిశ్రమ అవస రాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాల తో సుమారు తొమ్మిది వేల మంది యువతకు శిక్షణనిస్తారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తి మేరకు మంగళగిరిలో రూ.15 కోట్లతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఈ రెండు కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పనకు దారి చూపనున్నారు.

# వండుకోవటానికి, పడుకోవడానికి టైమ్ లేకున్నా..

ఆంధ్రప్రదేశ్: తెలుగుదే శం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన సాదినేని యామిని శర్మ, ప్రస్తుతం బీజేపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ఆమె కుమార్తె అమెరికాలో డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేయడంతో యామిని శర్మ ట్వీట్ చేశారు. గతంలో టీడీపీ ఫైర్ బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు పొందిన యామిని శర్మ, 2023లో టీడీపీకి రాజీనామా చేసి 2024లో బీజేపీలో చేరారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు.

సాదినేని యామిని శర్మ.. ఏపీ రాజకీయాల్లో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మహిళా నేత. తొలుత తెలుగుదేశం పార్టీలో పనిచేసిన సాదినేని యామిని శర్మ.. ఆ తర్వాత ఏపీలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల కారణంగా టీడీపీని వీడారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. మంచి వాగ్ధాటి కలిగిన నేతగా గుర్తింపు తెచ్చుకున్న సాదినేని యామిని శర్మకు.. ఏపీ రాజకీయ అంశాలపైనా, సమకాలీన రాజకీయ విషయాలపైనా మంచి పట్టుంది. అందుకే డిబేట్లలో ఎక్కువగా కనిపిస్తుంటారు. ఇక సాదినేని యామిని శర్మ కూతురు అమెరికాలో చదువుకుంటున్నారు. ఇటీవలే బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేశారు. డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ (ఇంజనీరింగ్) పూర్తిచేయటంతో కుమార్తెను అభినందిస్తూ సాదినేని యామిని శర్మ ఇటీవల ఓ ట్వీట్ చేశారు.

" కంగ్రాట్యులేషన్స్ మై స్వీట్ డార్లింగ్. వండుకోడానికి టైమ్, ఓపిక లేకపోయినా, నిద్ర పోవడానికి కూడా సమయం లేకపోయినా, ఇంటికి, కుటుంబ సభ్యులకు 4 ఏళ్ళు దూరంగా ఉన్నా ఏ రోజు తన లక్ష్యాన్ని మరవలేదు. ఎలాగైనా మంచి గ్రేడ్ తో డేటా సైన్స్‌లో బ్యాచిలర్స్ (ఇంజనీరింగ్) పూర్తి చేయాలని పట్టుదలతో కష్టపడింది. సాధించింది. నిన్ను చూస్తే గర్వంగా ఉంది. పిల్లలు ప్రయోజకులు అయినప్పుడే కదా తల్లితండ్రులకు నిజమైన ఆనందం, గర్వ కారణం." అంటూ సాదినేని యామిని శర్మ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్ కాగా.. సాదినేని యామిని శర్మను అభినందిస్తూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెట్టారు.



తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో సాదినేని యామిని శర్మ.. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా గుర్తింపు సంపాదించుకున్నారు. వైసీపీ విధానాలను ఎండగడుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే 2023 నవంబర్‌లో సాదినేని యామిని టీడీపీకి రాజీనామా చేశారు. టీడీపీ అధికార ప్రతినిధి హోదాతో పాటు తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం 2024 ఫిబ్రవరిలో సాదినేని యామిని బీజేపీ గూటికి చేరారు. బీజేపీ నేత, కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమక్షంలో సాదినేని యామిని శర్మ కాషాయ కండువా కప్పుకొన్నారు. అప్పటి నుంచి భారతీయ జనతా పార్టీ తరుపున కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తున్నారు. అలాగే సోషల్ మీడియా మాధ్యమాల్లోనూ సాదినేని యామిని యాక్టివ్‌గా ఉంటారు.

# శ్రీవారి మెట్టు నడక మార్గంలో వెళ్తున్నారా..

తిరుమల: శ్రీవారి భక్తులకు టీటీడీ ఈవో శ్యామల రావు గుడ్ న్యూస్ చెప్పారు. శ్రీవారి మెట్టు నడక మార్గంలో టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి దివ్యదర్శనం టోకెన్ల జారీలో భక్తులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. శ్యామలరావు తనిఖీలు నిర్వహించారు. శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు ఇబ్బందులు తప్పేలా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు భక్తుల సంఖ్యను పెంచే అంశాన్ని పరిశీలిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. ఇలా వచ్చే వారిలో కొంతమంది భక్తులు ముందే శ్రీవారి దర్శనం టికెట్లు బుక్ చేసుకుని వస్తే.. మరికొంతమంది భక్తులు నడకమార్గం ద్వారా తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకుంటూ ఉంటారు. అలిపిరి నడక మార్గం నుంచే కాకుండా శ్రీవారి మెట్టు నుంచి కూడా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. అలిపిరి నడకమార్గంతో పోలిస్తే శ్రీవారిమెట్టు మార్గం మెట్లు తక్కువగా ఉండటంతో కొంతమంది భక్తులు అక్కడి నుంచి తిరుమలకు వెళ్లడానికి ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇక తిరుమలకు కాలినడకన వెళ్లేవారికి టీటీడీ దివ్య దర్శనం టోకెన్లు జారీ చేస్తుంది అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల వద్ద శ్రీవారి దివ్య దర్శనం టైమ్ స్లాట్ టోకెన్లు జారీ చేస్తోంది. అయితే శ్రీవారిమెట్టు వద్ద వీకెండ్స్, సెలవు రోజుల్లో ఈ దివ్యదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లకు భారీ డిమాండ్ ఉంటోంది.



ఈ డిమాండ్‌ను కొంతమంది ఆటోడ్రైవర్లు సొమ్ము చేసుకుంటున్నారు. శ్రీవారి దర్శనం కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు శ్రీనివాస మంగాపురం, రైల్వే స్టేషన్, తిరుపతి బస్టాండ్ వద్ద మాయమాటలు చెప్పి శ్రీవారి మెట్టు వద్ద దివ్యదర్శనం టోకెన్లు ఇప్పిస్తామని ఆటోలలో ఎక్కించుకుంటున్నారు. ఒక్కో భక్తుడి నుంచి వందల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో శ్యామలరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు, తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులు టోకెన్లు పొందటంలో అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియటంతో టీటీడీ ఈవో, టీటీడీ ఏఈవో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీటీడీ ఈవో శ్యామలరావు తిరుమల శ్రీవారి దర్శనం కోసం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

శ్రీవారి మెట్టు మార్గంలో దివ్యదర్శనం టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని టీటీడీ ఈవో చెప్పారు. టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోడ్రైవర్లు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు తెలిసిందన్నారు. భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్న టీటీడీ ఈవో.. ఈ నేపథ్యంలో భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుంటామని.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టుకు బస్సుల సంఖ్య పెంచటం సహా.. శ్రీవారి మెట్టు వద్ద టోకెన్లు జారీ చేసే కేంద్రాలను పెంచే విషయాన్ని ఆలోచిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.

# మ్యారేజ్ సర్టిఫికేట్‌తో ఇన్ని ప్రయోజనాలా..

ఆంధ్రప్రదేశ్: ఓ ముఖ్యమైన విషయంలో కొత్త జంటలు అంతగా శ్రద్ధ చూపించడం లేదు. అదే మ్యారేజ్ రిజిస్ట్రేషన్.. వివాహ నమోదు అనేది చట్టబద్ధమైన ప్రక్రియ. పెద్దల అంగీకారంతో, బంధుమిత్రుల సమక్షంలో ఒక్కటయ్యే వధూవరులు.. తమ వివాహాన్ని అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. దీంతో తప్పనిసరిగా వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్తున్నారు.

మ్యారేజ్ సర్టిఫికేట్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెప్తున్నారు. ఉద్యోగులకు నామినీ నమోదు సమయంలో మ్యారేజీ సర్టిఫికేట్ అవసరపడుతుందని చెప్తున్నారు. భార్యను లేక భర్తను నామినీగా నమోదు చేయాలనుకుంటే వివాహ నమోదు పత్రం అవసరమని సూచిస్తున్నారు. అలాగే విదేశాలకు వెళ్లేటప్పుడు పాస్‌పోర్టు, వీసా, వర్క్ పర్మిట్, ఇన్సూరెన్స్ వంటి వాటికి ఈ సర్టిఫికేట్ అవసరమని చెప్తున్నారు. ఇక ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నా మ్యారేజీ సర్టిఫికేట్ ముఖ్యమని సలహా ఇస్తున్నారు.

### మ్యారేజ్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు

మరోవైపు మ్యారేజ్ రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వ యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పెళ్లికి సంబంధించిన శుభలేఖతో పాటుగా వధూవరుల పాస్?పోర్టు సైజు ఫోటోలు, వయసు ధ్రువీకరణ కోసం బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు జిరాక్సులను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. అలాగే పదోతరగతి చదివి ఉంటే పదో తరగతి మార్కుల జాబితా జిరాక్స్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే వధూవరుల తరుఫున ఇద్దరి చొప్పున సాక్షి సంతకాలు అవసరం. ఈ వివరాలన్నింటిని గ్రామ, వార్డు సచివాలయ అధికారులకు అందజేస్తే వారు పరిశీలిస్తారు. పంచాయతీ లేదా మున్సిపాలిటీ ఆఫీసుకు పంపుతారు. అనంతరం రూ.500 ఫీజు చెల్లించి మ్యారేజీ సర్టిఫికేట్ పొందొచ్చు. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందేందుకు మరో విధానం కూడా అందుబాటులో ఉంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం లో స్లాట్ బుక్ చేసుకోవటం ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా వివాహాన్ని నమోదు చేసుకోవచ్చు. కొత్తగా పెళ్లైనవారు, మ్యారేజీ సర్టిఫికేట్ లేని వారు.. తమ వివాహాన్ని రిజిస్టర్ చేసుకోవాలని సూచిస్తున్నారు.



## ఓలా ఎలక్ట్రిక్ కంపెనీకి షాక్..

# సెబీ స్ట్రాంగ్ వార్నింగ్..!

నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణనించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

ఓలా షేరు ధర..

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# 10 రోజుల్లో 46 శాతం పెరిగిన స్టాక్.. 5 ఏళ్లలో లక్షకు రూ.17 లక్షలు!

రక్షణ రంగానికి చెందిన హైదరాబాద్ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. కేవలం 10 సెషన్లలోనే ఏకంగా 46 శాతం లాభాలు అందించింది. అదే అపోలో మైక్రో సిస్టమ్స్. ఈ కంపెనీ స్టాక్ గత 5 సంతవ్సరాల్లో 1631 శాతానికిపైగా లాభాలతో లక్షను రూ.17 లక్షలకుపైగా చేసింది. ఈ స్టాక్ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన రక్షణ రంగంలో సేవలందించే ప్రముఖ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. రూ.4 వేల కోట్ల మార్కెట్ క్యాప్ కలిగిన ఈ హైదరాబాద్ కంపెనీ స్టాక్ తమ ఇన్వెస్టర్లపై కాసులు కురిపిస్తోంది. ఇటీవలి సెషన్స్‌లో గమనిస్తే దూసుకెళ్తోంది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో గత 10 సెషన్లను గమనిస్తే ఈ స్టాక్ ఏకంగా 46 శాతం మేర లాభాలు ఇచ్చింది. షేరు ధర రూ.93 నుంచి రూ.135 పైకి చేరింది. అంతే కాదు గత ఐదేళ్లలో చూసుకుంటే తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్లు అందించింది.

హైదరాబాద్ కేంద్రంగా రక్షణ రంగానికి సంబంధించిన పలు ఉత్పత్తులను తయారు చేస్తోంది అపోలో మైక్రో సిస్టమ్స్. ఇటీవలే డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుంచి రూ.6.14 కోట్లు విలువైన ఆర్డర్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. అలాగే కొద్ది రోజుల క్రితమే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. అందులో కొత్త ఆర్డర్ రూ.130.96 కోట్లు విలువైనవి పొందినట్లు తెలిపింది. ఈ గణాంకాలు పరిశీలిస్తే కంపెనీ ఆర్డర్ బుక్ మంచి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. దీంతో లాభాల్లో దూసుకెళ్తోంది.

అపోలో మైక్రో సిస్టమ్స్ హైదరాబాద్ కేంద్రంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రో మెకానికల్, ఇంజినీరింగ్ డిజైన్, తయారీ, సరఫరా వంటి సేవలు అందిస్తోంది. డిఫెన్స్, స్పేస్, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్టార్లలో వివిధ ఉత్పత్తుల డిజైన్, తయారీ, హై పర్ఫామెన్స్ మిషన్, టై క్రిటికల్ సొల్యూషన్స్ అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల, రక్షణ మంత్రిత్వ శాఖకు వివిధ ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్, సరఫరా చేస్తోంది.




ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 84.38 శాతం పెరిగి రూ.161 కోట్లుగా నమోదు చేసింది. నెట్ ప్రాఫిట్ రూ.15.7 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇది రూ.7 కోట్లుగానే ఉంది. స్టాక్ మార్కెట్‌లో చైనా కొత్త వైరస్ హెచ్ఎంపీవీ భయాలు నెలకొన్న వేళ సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దీంతో అపోల్ మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్‌లోనూ లాభాల స్వీకరణ కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో ఇవాల్టి ట్రేడింగ్ సెషన్‌లో ఈ వార్త రాసే సమయానికి 2.48 శాతం నష్టంతో రూ.132.28 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.147.55గా ఉండగా కనిష్ఠ ధర రూ.87.99 వద్ద ఉంది. ఈ స్టాక్ గత 5 సంవత్సరాల్లో 1631 శాతం పెరిగింది. అంటే లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.17.31 లక్షల పైన వస్తాయి.

# రిబేట్ ఫామ్స్ అప్డేట్ చేసిన ఐటీ శాఖ..

ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది. ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ




మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ మీరు ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఖాళీగా వదిలేస్తే ఎలాంటి రిబేట్ రాదని గుర్తుంచుకోవాలి. అలాగే పూర్తి వివరాలు తెలుసుకుని అప్డేట్ చేయాలని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్-3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతి ఒచడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడువు పెంచినా సరైన సదుపాయాలు అందుబాటులోకి తేలేదని పేర్కొంటున్నారు.

## 50 వేలు గ్యారెంటీ రిటర్న్స్!

ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ ప్లాన్ కొనుగోలు చేసేందుకు వయసు 90 రోజుల నుంచి గరిష్ఠంగా 65 ఏళ్లుగా ఉంది. కనీస బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలుగా ఉంటుంది. అంటే మీరు చెల్లించే ప్రీమియం మెచ్యూరిటీ సమయానికి రూ.5 లక్షలు నిండాల్సి ఉంటుంది. జీవన్ ఉత్సవ్ పాలసీ ప్రీమియమ్ కాల వ్యవధి 5-16 ఏళ్ల మధ్య ఉంటుంది. తమకు అనువైన టర్మ్ ఎంచుకోవచ్చు. ఈ పాలసీ కొనుగోలు చేసిన తర్వాతా నిర్దేశిత సమయం నుంచి ప్రతి సంవత్సరం పెట్టుబడిలో 10 శాతం చొప్పున పాలసీదారుడికి జీవితాంతం అందిస్తారు. పాలసీ దారుడు 100 ఏళ్లు జీవించి ఉంటే అప్పటి వరకూ డబ్బులు వస్తూనే ఉంటాయి.

ప్రీమియం టర్మ్ 5 ఏళ్లు ముగిసిన తర్వాత మరో 5 సంవత్సరాలు డిఫెర్డ్ పీరియడ్ ఉంటుంది. అంటే 5 ఏళ్లు వేచి ఉండాలి. ఆ తర్వాత ఏడాది అంటే 11వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సమ్ అష్యూర్డ్ నుంచి 10 శాతం మీకు చెల్లిస్తారు. అంటే రూ.5 లక్షల పాలసీ తీసుకున్నారు కాబట్టి అందులో 10 శాతం అంటే రూ.50 వేలు వస్తాయి. పాలసీదారుడు జీవించి ఉన్నంత కాలం గ్యారెంటీ రిటర్న్స్ ఉంటాయి.

# ట్రూడో రాజీనామాతో కెనడాకు కొత్త ప్రధాని..

నాలుగు రోజుల క్రితమే కెనడా ప్రధాన మంత్రి పదవకి.. జస్టిన్ ట్రూడో పదవికి రాజీనామా చేశారు. ప్రధాని పదవితో పాటు లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా తప్పుకున్నాడు. దీంతో ఆ దేశానికి కొత్త ప్రధాన మంత్రి రాబోతున్నాడు. ముఖ్యంగా మార్చి 9వ తేదీన లిబరల్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆ అధ్యక్ష పదవిలోకి వచ్చే వ్యక్తే.. ఆ దేశ నూతన ప్రధాని అవుతాడని అంతా అనుకుంటున్నారు.

జనవరి 6వ తేదీన కెనడా ప్రధాన మంత్రి తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. అలాగే లిబరల్ పార్టీ అధ్యక్ష పదవీ బాధ్యతల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు వివరించారు. అయితే ఈ స్థానాల్లోకి మళ్లీ ఎవరు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈక్రమంలోనే తాజాగా లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. తమ పార్టీ అధ్యక్షుడిని మార్చి 9వ తేదీన ఎన్నుకుంటామని ప్రకటించింది. అయితే ఆ పార్టీ అధ్యక్ష పదవిలోకి రాబోయే వ్యక్తే ఆ దేశ ప్రధాని కూడా అవుతాడని అంతా భావిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

2015లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కెనడా ప్రధాన మంత్రి బాధ్యతలను చేజిక్కుంటున్నారు జస్టిన్ ట్రూడో. అయితే ఈమధ్య కాలంలో సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై

**ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు.**



తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు అమెరికా నుంచి కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి మొదలు అయింది. ఇటీవలే అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్.. పదవీ బాధ్యతలు స్వీకరించకముందే కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తామని తెలిపారు. అలాగే వలసలు, అక్రమ రవాణా నిరోధించకపోతే కెనడాను తమ దేశ 51వ రాష్ట్రంలో చేర్చుకుంటామని ప్రకటించారు.

ఇలా ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు. అలాగే కొత్త నేతను ఎన్నుకున్న తర్వాతే ఇదంతా జరుగుతందని చెప్పుకొచ్చారు. కొత్త ప్రధాని ఎంపిక ప్రక్రియను కొనసాగించేందుకు మార్చి 24వ తేదీ వరకు పార్లమెంటును వాయిదా వేస్తున్నట్లు జస్టిన్ ట్రూడో స్పష్టం చేశారు. ఇక అప్పటి నుంచి కెనడా తదుపరి ప్రధాని ఎవరనే దానిపై పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. మార్చి 9వ తేదీన పార్టీ అధ్యక్షుడు ఎవరో తేలుస్తామని పార్టీ చెప్పగా.. ప్రధాని కూడా ఆయనే అవుతాడని అంతా డిసైడ్ అయిపోయారు. ముఖ్యంగా ఈ పదవిని చేజిక్కుంచుకునేందుకు అనేక మందే లైన్లో ఉన్నారు. కానీ ఎక్కువగా ఈ ఐదుగురిలోనే అధ్యక్ష పదవి వరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వారిలో భారత సంతతికి చెందిన ఎంపీలు అనితా ఆనంద్, జార్జ్ చాహల్, చంద్ర ఆర్యలతో పాటు క్రిస్టినీ ఫ్రీలాండ్, మార్క్ కార్నీ పేర్లు వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# పిల్లల్ని కంటే 84 వేలిస్తాం..



పెళ్లైన ప్రతీ అమ్మాయి కోరుకునే మొదటి కోరిక తాను తల్లి కావాలని. ఎక్కడో కొందరు తప్పితే అందరూ అమ్మ అనే పిలుపు కోసం అందరూ వేచి చూస్తుంటారు. ఎన్ని ఆరోగ్య సమస్యలు వచ్చినా, ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అయినా తల్లేయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ తల్లి అయితే తామే ఆర్థిక సాయం చేస్తామంటూ రష్యా సర్కారు ముందుకు వచ్చింది. మొత్తంగా 84 వేల రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీ కోసం. పెళ్లి చేసుకున్న ప్రతీ అమ్మాయి తాను తల్లి కావాలని ఎన్నెన్నో కళలు కంటుంది. ఏవైనా సమస్యలు ఉన్నా ఆస్పత్రుల చుట్టూ తిరిగుతూ.. లక్షల్లో డబ్బు ఖర్చు చేసి మరీ అమ్మా అనే పిలుపుకు దగ్గరవుతుంది. ఆరోగ్య సమస్యలు, ఎన్ని ఆర్థిక సమస్యలు వచ్చినా తల్లిదండ్రులు లెక్కచేయరు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ రష్యాలో మాత్రం తల్లి కావాలంటే ఆర్థిక సమస్యల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే తల్లయ్యే ప్రతీ అమ్మాయికి ఆ సర్కారు 84 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

**పాతికేళ్లుంటే చాలు 10 వేల రూబిళ్లు..**

25 ఏళ్లకంటే తక్కువ ఉన్న విద్యార్థులు ఎవరైనా సరే తల్లి అయితే రష్యా సర్కారు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా 10, 000 రూబిళ్లు అంటే ఇండియా కరెన్సీలో అక్షరాలా 84 వేల రూపాయలు అందజేస్తామని వివరించింది. రష్యాలోని కరేలియా ప్రాంత వాసుల అయి ఉండి.. స్థానిక విశ్వవిద్యాలయం లేదా కళాశాలల్లో విద్యనభ్యసించే ప్రతీ అమ్మాయికి ఈ ఆఫర్ వర్తిస్తుందని వెల్లడించింది. అయితే పిల్లల్ని కనేందుకు రష్యా సర్కారు ప్రోత్సహకాలను అందించేందుకు పెద్ద కారణమే ఉందిలెండి.

**వృద్ధుల సంఖ్య పెరుగుతూ యువత సంఖ్య తగ్గుతూ..**

రష్యాలో రోజురోజుకూ జనాభా తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా వృద్ధుల సంఖ్య విపరీతంగా పెరుగుతూ యువత సంఖ్య బాగా తగ్గుతూ వస్తోంది. చైనా, జపాన్ వంటి దేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ దేశాలు సైతం ప్రోత్సహకాలు అందించాయి. అదే బాటలో నడవాలని రష్యా కూడా నిర్ణయించుకుంది. ఈక్రమంలోననే పలు ప్రోత్సహకాలు అందించేందుకు సిద్ధం అయింది. గతంలో మొదటి సారి తల్లి అయిన మహిళకు 6,34,400 రూబిళ్లు ఇచ్చేవాళ్లు. కానీ 2024లో దీన్ని 6, 77, 000లకు పెంచారు. అలాగే రెండోసారి తల్లయ్యే మహిళలకు 8,33,000 రూబిళ్లు ఇస్తుండగా.. గతేడాది నుంచి దీన్ని 8,94,000లకు పెంచారు.

**25 ఏళ్ల కనిష్టానికి చేరుకున్న రష్యా జనాభా రేటు**

2024 మొదట్లో రష్యాలో కేవలం 5,99,600 జననాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2023తో పోలిస్తే 16 వేల జననాలు తగ్గాయి. గత పాతిక సంవత్సరాలలో ఇంత తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదు. ఇది చూస్తుంటేనే రష్యాలో జనాభా పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ ప్రోత్సహకాలు అందిస్తూ.. జనాభా వృద్ధి కోసం రష్యా చర్యలు చేపట్టింది.

# పోలీసుగా మారిన యూపీ గ్యాంగ్‌స్టర్..

గ్యాంగ్‌స్టర్ నుంచి నేరుగా హోంగార్డుగా ఉద్యోగాన్ని సంపాదించాడు. జెహానాగంజ్‌కు చెందిన మున్నా యాదవ్‌ను 1984వ సంవత్సరంలో హత్య చేశాడు. ఈ ఒక్క హత్య మాత్రమే కాకుండా అనేక దొంగతనాలు, దోపిడీలకు కూడా పాల్పడ్డాడు. 1984 నుంచి 1987 వరకు అంటే మూడేళ్ల పాటు అనేక కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈక్రమంలోనే 1988వ సంవత్సరంలో యూపీ పోలీసులు నక్కుపై గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేశారు. మోస్ట్ వాంటెడ్‌గా కూడా ప్రకటించారు. ఇక అప్పటి నుంచి నక్కు ఎవరికీ కనిపించలేదు. అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని అంతా భావించారు. చాలా రోజుల పాటు పోలీసుల గాలింపు చర్యలు చేపట్టినా అతడు దొరక్కపోవడంతో.. కేసును పక్కన పెట్టేశారు. కానీ నక్కు మాత్రం తాను చేసిన నేరాల నుంచి తప్పించుకోవడానికి ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తన పేరుతో పాటు ప్రాంతాన్ని కూడా మార్చుకున్నాడు. నక్కు పేరును తొలగించుకుని నందలాల్ యాదవ్‌గా మార్చుకున్నాడు. అలాగే అందులో తన తండ్రి పేరును కూడా మార్చాడు. లోక్తై యాదవ్ కొడుకుగా పెట్టుకున్నాడు. 4వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న అతడు 8వ తరగతి వరకు చదువుకున్నట్లుగా నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించుకున్నాడు.

ఈ ఆధారాల సాయంతోనే 1989లో హోంగార్డుగా ఉద్యోగం సంపాదించాడు. 1922లో స్థానిక పోలీసులు నందలాల్ యాదవ్ క్యారెక్టర్ సర్టిఫికేట్‌పై సంతకాలు చేయడం గమనార్హం. ఇక అప్పటి నుంచి 2024 వరకు పోలీస్ స్టేషన్‌లోనే హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు నక్కు. దాదాపు 35 సంవత్సరాలుగా పక్కనే ఉన్న ఈ గ్యాంగ్‌స్టర్‌పై.. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.

# స్క్విడ్‌గేమ్ సూట్‌లో పార్లమెంటుకు...

సాధారణంగా పార్లమెంటు సమావేశాలకు ఉభయసభల ఎంపీలు వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా అనేక మంది ఎంపీలు.. స్క్విడ్ గేమ్‌లో కంటెస్టెంట్ల లాగా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి.. పార్లమెంటులోకి వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే?



స్క్విడ్ గేమ్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఫేమస్ అయిన వెబ్‌సిరీస్‌లలో ఇదీ ఒకటి. అందులో నిర్వహించే గేమ్‌లో ఓడిపోయిన వారిని చంపేస్తూ ఉంటారు. ఈ స్క్విడ్ గేమ్‌లో గెలిచిన వారికి భారీగా డబ్బు లభిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల విడుదలైన స్క్విడ్ గేమ్ 2 బాగా పాపులర్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. స్క్విడ్ గేమ్ సిరీస్‌లో నటించే నటీనటులు వేసుకునే గ్రీన్ కలర్ డ్రెస్‌ను లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు వేసుకుని.. పార్లమెంటుకు రావడం కనిపిస్తోంది. పార్లమెంటులో ప్రసంగిస్తుండటం కూడా ఆ వీడియోలో చూడొచ్చు. ఇక లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాత్రం అందరిలా కాకుండా బ్లాక్ కలర్ డ్రెస్‌లో కనిపించారు.

అయితే ఇదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ మాయ. ఏఐ ఉపయోగించి భారత రాజకీయ నాయకులకు సంబంధించి రూపొందించిన ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా సహా అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఆ వీడియోలో కనిపించారు.

ఇక గ్రీన్ సూట్‌లో వారంతా పార్లమెంట్‌కు వచ్చి.. సమావేశాల్లో పాల్గొన్నట్టుగా ఉన్న ఆ వీడియో నెటిజన్లు బాగా నచ్చుతోంది. దీంతో ఆ వీడియోకు లైక్‌లు, షేర్లు, కామెంట్ల వర్షం కురుస్తోంది. ఆ వీడియో చూడటానికి బాగుందంటూ నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు సభలో ప్రసంగిస్తున్నట్లు కూడా అందులో ఉంది. స్క్విడ్ గేమ్ ఫస్ట్ సీజన్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే స్క్విడ్ గేమ్ సీజన్ 2 నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. స్క్విడ్ గేమ్ సీజన్ 2 విడుదలైన తొలి వారం రోజుల్లోనే అత్యధికంగా 68 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 92 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ ర్యాకింగ్స్‌లో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే స్క్విడ్ గేమ్ 3 ఉంటుందని సీజన్ 2 చివర్లో రివీల్ చేశారు.

# మైగ్రేన్, జ్వరం తగ్గుతుంది..









ఆయుర్వేదంలో ఎన్నో గొప్ప మూలికలు ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాంటి కొన్ని మూలికలతో టీ చేసుకుని తాగడం మంచిదని ఆయుర్వేద నిపుణుడు దీక్షా భావ్సర్ చెబుతున్నారు. ఆయన చెబుతున్న టీ ఏంటి. ఎలా తయారు చేయాలి. దీనిని తాగితే వచ్చే లాభాలు ఏంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. ట్యాబ్లెట్స్ బదులు కషాయం.. జ్వరం, తలనొప్పిగా ఉన్నప్పుడు చాలా మంది ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. కానీ, వీటి బదులు కషాయాలు వాడితే చాలా మంచిది. అలాంటి ఓ బెస్ట్ కషాయం గురించి ఇప్పుడు చూద్దాం. ఈ కషాయ తయారీకి ఏయే పదార్థాలు కావాలి, దీనిని ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. గులాబీ రేకులని చాలా మంది ఇష్టపడతారు. వీటిని వాసన చాలా బావుంటుంది. ఇవి జ్వరాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. మీ శరీర టెంపరేచర్ని తగ్గించడంలో గులాబీరేకులు ముందుంటాయి. ఇది ఫ్లూ టైమ్లో హ్యాపీ హార్మోన్స్ని విడదల చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అదనపు కార్టిసోల్ని తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ వైరల్ లక్షణాలు జలుబు, ఫ్లూ సీజన్లో వాడడం చాలా మంచిది. దీని వల్ల మంచి నిద్ర మీ సొంతమవుతుంది. థైరాయిడ్, ఒత్తిడి, నిద్రలేమి, వాపు, మొటిమలని దూరం చేస్తుంది.

కరివేపాకు.. వంటల్లో కరివేపాకుని ఎక్కువగా వాడతాం. ఇది ఔషధ గుణాలను కలిగి ఎన్నో సమస్యలని దూరం చేస్తుంది. ఇది జ్వరం, అతిసారం, విరోచనాలు, వికారం, వాంతులు, రక్తహీనత, మధుమేహం, హార్మోన్ల బ్యాలెన్స్ సరిచేస్తుంది.

ధనియాలు.. ధనియాల నీటిని తాగడం వల్ల వైరల్ ఫీవర్ లక్షణాల నుండి రిలాక్స్ అవ్వొచ్చు. ఇమ్యూనిటీని మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల మీ టెంపరేచర్ని తగ్గిస్తుంది. జీవక్రియని పెంచుతుంది. తలనొప్పి, వాపుని తగ్గిస్తుంది.





# యాంటీబయాటిక్ వాడుతున్నారా..?









బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వైద్యులు యాంటీబయాటిక్స్ను ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. యాంటీబయాటిక్ మెడిసిన్స్ బ్యాక్టీరియాన్ని నాశనం చేయడానికీ, వాటి పెరుగుదలను ఆపడానికి సహాయపడతాయి. గొంతు ఇన్ఫెక్షన్స్, యూటీఐ, న్యుమోనియా వంటి అనారోగ్యాలతో పోరాడటానికి యాంటీబయాటిక్స్ సహాయపడతాయి. అయితే యాంటీబయాటిక్స్ వాడితే అతిసారం, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు ఎదురవుతాయి. యాంటీబయాటిక్స్ వాడేప్పుడూ ఈ సమస్యలను నివారించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. యాంటీబయాటిక్ మెడిసిన్ తీసుకుంటున్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకోవాలో డాక్టర్ వరలక్ష్మి తన ఇన్స్టాగ్రామ్ పేజ్లో వివరించారు. అనారోగ్య సమయంలో జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉంటుంది. ఆహారం జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని బాగా ఉడికించిన ఆహారం తీసుకోండి. అలాగే, ఆహారం వేడిగా తీసుకుంటే.. త్వరగా జీర్ణ అవుతుందని డాక్టర్ వరలక్ష్మి అన్నారు. యాంటీబయాటిక్స్ వాడుతున్నప్పుడు.. కిచిడీ వంటి సాదా ఆహారం తీసుకుంటే మంచి.

మజ్జిగా తాగండి.. భోజనం చేసిన తర్వాత మజ్జిగ తాగితే జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. ఇది మీ ప్రేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది, మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగులలో మంచి బ్యాక్టీరియా అభివృద్ధికి సహాయపడతాయి.మజ్జిగలో 1 చిటికెడు ఉప్పు, అర టీస్పూన్ జీలకర్ర పొడి, చిటికెడు గరంమసాలా వేసుకుని తాగండి. ఇలా చేస్తే.. యాంటీబయాటిక్స్ కడుపుపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపవు.

ఆకలి వేసినప్పుడే తినండి.. యాంటీబయాటిక్స్ మీ ఆకలిని తగ్గిస్తాయి. కాబట్టి, మీకు ఆకలిగా అనిపించినప్పుడే తినండి. ఆకలి పెరగాలంటే గోరువెచ్చని నీరు తాగి నెమ్మదిగా నడవాలి. ఇది మీ ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.

సూప్ తాగండి.. సూప్లు మృదువుగా ఉంటాయి, దీంతో త్వరగా జీర్ణం అవుతాయి. శరీరం వాటిని సులభంగా గ్రహిస్తుంది. మీరు కూరగాయల సూప్, బియ్యం గంజి, పెసర పప్పు సూప్ వంటివి చేసుకుని తినండి. ఇవి సులభంగా జీర్ణం అవుతాయి. వికారం కూడా తగ్గుతుంది. ఆరోగ్యం బాలేనప్పుడు.. హైడ్రేట్గా ఉండటం చాలా ముఖ్యం. ఇది మీ శరీరం ఇన్ఫెక్షన్తో పోరాడటానికి, మీ మందులు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే యాంటీబయాటిక్స్ జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం చూపకుండా రక్షిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజుకు 8 గ్లాసుల నీళ్లు తప్పక తాగాలి.



# ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయ్..!

చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉండ దు. అయితే, చాలామంది అమ్మాయిలు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బందిపడూ తూ ఉంటారు. సెబమ్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, జన్యుపరమైన కారణాలు, వృద్ధాప్యం వంటి కారణాల వల్ల చర్మం ఉపరితలంపై ఓపెనింగ్స్ పెద్దవి కావచ్చు. ఓపెన్ పోర్స్ కారణంగా మొటిమలు, వైట్హెడ్స్, బ్లాక్హెడ్స్, బ్రెక్అవుట్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఓపెన్ పోర్స్ను పూర్తిగా తగ్గించలేనప్పటికీ.. వీటిని కవర్ చేయడానికి కొన్ని ఎఫెక్టివ్ హెూంరెమిడీస్ సహాయపడతాయి.



ముల్తానీ మట్టి.. ముల్తానీ మట్టి ఓపెన్ పోర్స్ను కవర్ చేయడానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది చికాకు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యల నుంచీ ఉపశమనం అందిస్తుంది. ఇందులోని సహజ శీతలీకరణ గుణాలు చర్మాన్ని శాంతపరు స్తాయి, చర్మంలోని అధిక నూనెను గ్రహిస్తుంది, పేరుకున్న మలినాలను తొలగిస్తుంది. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ముల్తానీ పట్టిలో రోజ్ వాటర్ కలిపి మృదువైన పేస్ట్లా తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్ను ముఖానికి ప్యాక్లా అప్లై చేసుకోండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోండి. రోజ్ వాటర్ అందుబాటులో లేకుంటే, పెరుగు, టమాటా రసం కూడా ఉపయోగించవచ్చు. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయి.

శనగపిండి.. శెనగ పిండి దశాబ్దాలుగా దాని సౌందర్య ప్రయోజ నాలకు ప్రసిద్ధి చెందింది. ఇది అద్భుతమైన ఎక్స్ఫోలియంట్, క్లెన్సర్గా పని చేస్తుంది. చర్మం నుంచి అదనపు నూనెను



సమర్థవంతంగా తొలగిస్తుంది. శనగపిండిలో పెరుగు, ఆలివ్ నూనెతో మిక్స్ చేయండి. ఈ పేస్ట్ను ముఖానికి పట్టించి, వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. ఫేస్ ప్యాక్ని తీసివేసిన తర్వాత మీ ముఖంపై కొన్ని ఐస్ క్యూబ్లను సున్నితంగా రుద్దండి.

ఐస్ క్యూబ్స్.. ఓపెన్ పోర్స్ తగ్గించడానికి ఐస్ క్యూబ్స్ ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. శుభ్రమైన క్లాత్ తీసుకుని దానిలో ఐస్ క్యూబ్ వేసి చుట్టండి. వీటితో 15-30 సెకన్ల పాటు సున్నితంగా రుద్దండి. చల్లని ఉష్ణోగ్రత రక్త నాళాలను సంకోచించడానికి హాయపడతాయి, చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. తద్వారా మీ రంధ్రాలు చిన్నవిగా కనిపిస్తాయి. ఇది చర్మానికి రిఫ్రెష్, టోనింగ్ ప్రభావాన్ని అందిస్తుంది. ఓట్స్ చర్మపు చికాకు, దురదను తగ్గిస్తుంది. ఇవి ఓపెన్ పోర్స్ను తగ్గించడానికి సహాయపడ తాయి. ఓట్స్ను మెత్తగా పొడి చేసి, దానిలో నీళ్లు, తేనె వేసి పేస్ట్లా కలపండి. ఈ పేస్ట్ను మీ ముఖానికి ప్యాక్లా అప్లై చేయండి. అరగంట తర్వాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వతా మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

# ఒత్తిడి తగ్గుతుంది... ఇమ్యూనిటీ పెరుగుతుంది..!

మూన్ మిల్క్ పేరు మీరు ఎప్పుడైనా విన్నారా..? మూన్ మిల్క్ అంటే లేటెస్ట్ ట్రెండ్ అనుకుంటారేమో.. కానీ ఇది పురాతనమైన ఆయుర్వేద పానీయం. మూన్ మిల్క్ వాత, పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. అసలు మూన్ మిల్క్ అంటే ఏమిటి? దీన్ని ఎలా తయారు చేస్తారు, దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

మూన్ మిల్క్ అంటే.. మూన్ మిల్క్ను ప్రత్యేకంగా ఆవు పాలతో తయారు చేస్తారు. మీకు కావాలంటే.. బాదం, సోయా, ఓట్స్ పాలతోనూ తయారు చేసుకోవచ్చు. ఈ పాలలో దాల్చినచెక్క, ఏలకులు, పసుపు వంటి ఔషధ గుణాలు మెండుగా ఉండే ఆయుర్వేద మూలికలు ఉంటాయి. పసుపు, మూన్ మిల్క్కు అందమైన బంగారు రంగును ఇస్తుంది. అలాగే దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్ గుణాలు.. ఈ పాల సుగుణాలను మరింత పెంచుతాయి.

నిద్ర మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్.. నిద్రను ప్రోత్సహిస్తుంది,









ప్రశాంతమైన నిద్రను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పాలలో అమైనో యాసిడ్ ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరోటోనిన్, మూడ్-స్టెబిలైజింగ్ హార్మోన్, ఇది నిద్రకు కారణమైన మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే.. రాత్రి నిద్రపోయే ముందు ఈ పాలు తాగితే మేలు జరుగుతుంది.

ఒత్తిడి తగ్గుతుంది.. మూన్ మిల్క్లో ప్రసిద్ధ ఆయుర్వేద మూలికైన ఆశ్వగంధ ఉంటుంది. ఇది శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి, తద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మీకు స్ట్రెస్ ఎక్కువైతే.. మూన్ మిల్క్ ఎంతో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్లో అల్లం, పసుపు వంటి సుగంధ ద్రవ్యాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. వర్షాకాలం ఈ డ్రింక్ తాగితే.. మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవచ్చు.



# పార్ట్నర్పై కోపం రావడానికి ఇవే కారణాలు..





భార్యాభర్తల మధ్య గొడవలు, కోపాలు కామన్ దీనికి చాలా కారణాలు ఉంటాయి. అయితే, రెగ్యులర్గా కోపం రావడానికి ముఖ్య కారణాలు ఉంటాయి. వాటి వల్లే ఒకరిపై ఒకరు కోప్పడి వాదించుకుని దూరమవుతారు. అలాంటి సమస్యల్ని ముందుగానే గుర్తించి సరిదిద్దుకోవడం చాలా అవసరం.

ఎక్స్పెక్టేషన్స్.. మీ పార్ట్నర్ మీరు ఊహించినదాని కంటే తక్కువగా ఏమైనా చేస్తే వారిపై కోపం వస్తుంది. ముందు నుంచి అనుకున్నంతగా వారి అంచనాలను అందుకోకపోతే ఆ బాధతో మీపై కోపమొస్తుంది. అందుకే వారు మీ గురించి ఏమనుకుంటున్నారు. ఏం చేస్తే వారికి నచ్చుతుందో కనుక్కుని ఆ పనులు చేయడం మంచిది.






పరిష్కారం కాని గొడవలు.. ఏవైనా గొడవలు జరిగినప్పుడు అవి పరిష్కారమవ్వకపోతే వాటి కారణంగా మనోవేదన, ఆవేదన వస్తుంది. ఇదే ఎక్కువగా ఆలోచించి కొత్త సమస్యలకి దారి తీసి కోపం పెరుగుతుంది. కాబట్టి, ఏ గొడవలు ఆ టైమ్కే సాల్వ్ చేసుకోవడం మంచిది. చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద సమస్యలకి దారి తీస్తాయని గుర్తుపెట్టుకోండి.

ఇంపార్టెన్స్ ఇవ్వకపోవడం.. అదే విధంగా మీరు మీ పార్ట్నర్కి ఇంపార్టెన్స్ ఇవ్వకపోయినా వారికి మీపై కోపమొస్తుంది. దీని వల్ల ఒకరిపై ఒకరికి కోపమొస్తుంది. చిరాకు పెరుగుతుంది. మీ పార్ట్నర్ పక్కనే ఉన్నా కూడా వేరేవారిని పట్టించుకోవడం, వారిని చూడడం, ఇష్టపడడం, మాట్లాడడం వంటివి చేస్తే వీరికి చాలా కోపమొస్తుంది.

దూరంగా ఉన్నప్పుడు.. సాధారణంగా మానసికంగా, శారీరకంగా దూరం పెరిగిన ప్పుడు ఇద్దరి మధ్య చాలా దూరం పెరుగుతుంది. అదే విధంగా, ఒకరిపై ఒకరికి కోపం కూడా వస్తుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. అందుకే మీ పార్ట్నర్కి రెగ్యులర్గా టచ్లో ఉండడం, ఫ్రెండ్స్లా కలిసి పనులు చేసుకోవడం చేస్తుండండి. ఈ కథనాలు ఆ వ్యక్తులు పంచుకున్న అనుభవాలను మాత్రమే తెలియజేస్తుంది. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# రక్తహీనతతో బాధపడుతున్నారా..



ఉదయం లేవగానే హెల్దీ ఫుడ్ తీసుకోవడం చాలా మంచిది. అందులో భాగంగానే డ్రై ఫ్రూట్స్ తినాలి. వీటిలో ముఖ్యంగా ఎండుద్రాక్షలో ఆరోగ్యానికి సంబంధించిన చాలా పోషకాలు ఉన్నాయి. వీటిని నిద్రలేవగానే ఖాళీ కడుపుతో తిని ఆ నీటిని తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

నానబెట్టిన ఎండుద్రాక్ష.. సాధారణంగా నానబెట్టిన ఎండుద్రాక్ష బాడీకి ఎన్నో బెనిఫిట్స్ని అందిస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు పోషకాలతో పాటు అనేక స్థాయిల్లో ఆరోగ్యాన్ని కాపాడే గుణాలు ఉన్నాయి. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి.



పొట్ట సమస్యలు దూరమవ్వడం.. మన రక్తంలో అసిడిటీ పెరగడం, శ్వాసకోశ వ్యవస్థలో అసిడిటీ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. కానీ, ఎండు ద్రాక్షని నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల బాడీకి పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా అందుతాయి. దీని వల్ల మన పొట్టలోని యాసిడ్స్ అదుపులో ఉండి కడుపుకి సంబంధించిన సమస్యలు దూరమవుతాయి.

టాక్సిన్స్.. బాడీలో టాక్సిన్స్ ఉండడం మంచిది కాదు. వీటిని లివర్ బయటకు పంపుతుంది. మారుతున్న జీవనశైలి, ఆహారం వల్ల కాలేయ పనితీరు ప్రభావితమవుతుంది. కాలేయం ఫెయిల్ అయితే కాలేయాన్ని తొలగిస్తారు. అలా కాకుండా ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు హెల్ప్ అవుతుంది. ఈ నీటిని తాగితే లివర్ డీటాక్సీఫై చేయడానికి హెల్ప్ అవుతుంది. ఎండుద్రాక్షను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయాన్నే పరగడపున తీసుకుంటే బాడీ కూడా డీటాక్సీఫై అవుతుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన కాలేయంలో పిత్తాన్ని ఉత్పత్తి చేయడానికి హెల్ప్ అవుతుంది.



జీర్ణ సమస్యలు.. ఎండుద్రాక్షలో కరగని ఫైబర్, సహజ ద్రవాలు ఉంటాయి. కాబట్టి, నానబెట్టిన నీటిని పరగడపున తాగితే మన జీర్ణక్రియ మెరుగవుతుంది. ప్రేగులు శుభ్రంగా మాతరతాయి. మలబద్ధకం దూరమవుతుంది. మన పొట్టని నేచురల్గానే క్లీన్ చేయడానికి ఈ వాటర్ బెస్ట్ రెమిడీ అని చెప్పొచ్చు. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల్ని దూరం చేయడానికి ఈ నీరు హెల్ప్ చేస్తుంది

రక్తహీనత.. నానబెట్టిన కిస్మిస్ నీటిని తీసుకోవడం వల్ల మనకు ఐరన్, బి కాంప్లెక్స్ విటమిన్లకి గొప్ప మూలం. ఇవి మన బాడీలో ఎర్రరక్తకణాల సంఖ్యని పెంచుతాయి. మనం తినే ఆహారంలోని ఐరన్ని గ్రహించేందుకు ఇవి సాయపడతాయి.



# గ్రామీణ నేపథ్యంలో సాగే ఉప్పు కప్పరంబు




ఒకవైపు సినిమాలు చేస్తునే మరోవైపు ఓటీటీలకు ఒకే చెబుతుంది నటి కీర్తి సురేష్. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్ చేస్తున్న ఈ అమ్మడు మరోవైపు ఉప్పు కప్పురంబు అంటూ ఒక ఓటీటీ సినిమా చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ చిత్రం నేరుగా ఈరోజు ప్రేక్షకుల ముందుకు రాగా ఈ చిత్రానికి ఐవీ శశి దర్శకత్వం వహించాడు. నటుడు సుహాస్ కీలక పాత్రలో నటించాడు. సినిమా కథ మొత్తం చిట్టి జయపురం అనే ఊరి చుట్టూ తిరుగుతుంది. తన తండ్రి మరణంతో చిట్టి జయపురం ఊరి పెద్దగా బాధ్యతలు తీసుకుంటుంది అపూర్వ (కీర్తి సురేశ్). అయితే అపూర్వకి ఇది సంతోషం ఇచ్చేలోపే ఊరికి విచిత్రమైన సమస్య వస్తుంది. ఊరిలో శ్మశానం కొరత ఎదురవుతుంది. ఆ ఊరిలో మొదటగా చనిపోయిన నలుగురికి మాత్రమే శ్మశానంలో చోటు ఉంటుంది. దీంతో ఈ విషయాన్ని ఊరి పెద్ద అయిన అపూర్వ ముందుకు తీసుకువెళతాడు కాటికాపరి చిన్న (సుహాస్). ఈ విషయం తెలిసిన అపూర్వ ఊరి కోసం ఏం చేసింది. అపూర్వకి కాటికాపరి చిన్న ఎలా సహాయపడ్డాడు. శ్మశానం సమస్య ల్లో ఎలాంటి చిచ్చు పెట్టిందనేది ఈ సినిమా కథ. యువ దర్శకులు ఈ మధ్య కొత్త కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలాంటి మరో కొత్త కథనే ఈ చిత్రం. చనిపోయిన తర్వాత శ్మశానం కొరత అనే సామాజిక సమస్యను వినోదంతో మేళవించి తెరకెక్కించే ప్రయత్నంలో దర్శకుడు ఐవీ శశి కొంతవరకు సఫలమయ్యారు. కీర్తి విషయానికి వస్తే.. ఇప్పటివరకు గ్లామర్, డీ-గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్న ఈ భామ చాలా రోజుల తర్వాత ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అపూర్వ అనే గ్రామ పెద్దగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమెకు శ్మశానం సమస్య ఎదురవ్వడం. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించా మని అనుకునేలోపు నలుగురు చనిపోవడంతో అది మరింత తీవ్రమవ్వడం ఆసక్తికరంగా సాగుతుంది. అలాగే ఈ సినిమాలో దర్శకుడు శ్మశానం చుట్టూ ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలను చూపించారు.

కీర్తి సురేష్ గ్రామ పెద్దగా బాగా నటించినప్పటికీ, ఆమె పాత్రలో కొన్ని తికమక పెట్టే సన్నివేశాలున్నాయి. ఒక సీన్‌లో అమాయకంగా కనిపించిన కీర్తి, మరో సీన్‌లో చాలా తెలివైన అమ్మాయిగా వ్యవహరించడం లాజికల్‌గా అనిపించదు. కొన్ని సీన్లలో ఆమె అతిగా స్పందించినట్లు కూడా అనిపిస్తుంది. అయితే కీర్తి నటన మాత్రం చాలా బాగుంది. సుహాస్ పాత్ర చాలా స్థిరంగా, ఎక్కడా తడబాటు లేకుండా ఉంటుంది. సినిమా మొత్తం ఎక్కువగా సుహాస్, కీర్తిల మధ్యే సాగుతుంది. కథలో అక్కడక్కడా చిన్న లోటుపాట్లు ఉన్నప్పటికీ,

# అనుష్క ఘాటీ మూవీ విడుదలకు సమస్యలు



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే సూచనలు మళ్లీ కనిపిస్తున్నాయి. గతంలో 'వేదం' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. యూవీ క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్ రెడ్డి, సాయిబాబా నిర్మిస్తున్న ఈ చిత్రం నుండి విడుదలైన గ్లింప్స్ ఇప్పటికే ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని మొదట ఏప్రిల్ 18న విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు. కానీ షూటింగ్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడింది. ఆ తర్వాత, మేకర్స్ అధికారికంగా జులై 11న సినిమాను విడుదల చేస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే షూటింగ్ కూడా పూర్తి చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, సినిమాకు సంబంధించిన సీజీ (కంప్యూటర్ (గ్రాఫిక్స్) పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల తేదీ లోపు అవి పూర్తయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీంతో, 'ఘాటీ' విడుదల మరోసారి వాయిదా పడే అవకాశం ఉందని.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుందని యూనిట్ వర్గాలు వెల్లడించాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కొత్త విడుదల తేదీగా ఆగస్టు 27ను నిర్మాతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనుష్క అభిమానులు 'ఘాటీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, సినిమా విడుదల ఎప్పుడు జరుగుతుందో వేచి చూడాలి.

# భారీ స్థాయిలో విడుదలకు వార్-2 సిద్ధం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ ముల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడుర్. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బ్జడెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్




కానుంది. అయితే ఈ సినిమా రిలీజ్ కు భారీ ఏర్పాట్లు చేస్తుంది యష్ రాజ్ ఫిల్మ్స్. ఇండియన్ సినిమా హిస్టరీలోనే జరగనటువంటి రీతిలో రిలీజ్ కు ఎ÷-లాన్ చేస్తున్నారట. వినిపిస్తున్న సమాచారం ప్రకారం వార్2 ను ఇండియా వైడ్ గా సుమారు 9,000 స్క్రీన్స్ లో రిలీజ్ చేసేలా ఎ÷-లాన్ చేస్తున్నారట. అదే జరిగితే ఇది ఓ హిస్టరీ అనే చెప్పాలి. ఇప్పటి వరకు అత్యధిక స్క్రీన్స్ లో రిలీజ్ అయిన ఇండియాన్ సినిమాల లిస్ట్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన రోబో 2.క్ష మొత్తం 7,500 స్క్రీన్స్ పేరిట ఉంది. ఇప్పుడు దాన్ని బీట్ చేయబోతుంది వార్ 2. ఇటు తెలుగు స్టేట్స్ లోను వార్ 2 రిలీజ్ కు భారీ ఏర్పాట్లు జారుతున్నాయి. ఈ సినిమా రైట్స్ ను సితార నాగవంశీ రూ. 90 కోట్లకు కొనుగోలు చేసారు. ఇంతటి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న వార్ 2 ఎంతటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# నితిన్ తమ్ముడు కథలో బలహీనతలు



కథాకథనంలో కానరాని సీక్వెన్స్ సుదీర్ఘ కెరీర్ ఉన్నా సరైన విజయం కోసం ఎదురు చూస్తున్న కథానాయకుల్లో నితిన్ ఒకరు. ఆయన నటించిన తాజా చిత్రమే 'తమ్ముడు'. 'వకీల్ సాబ్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తుండటం, దిల్ రాజు నిర్మాత కావడం, లయ కీలక పాత్ర పోషించడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఏ చిత్రానికైనా కథాకథనం ముఖ్యం. చెప్పదల్చుకుంది సూటిగా చెప్పకుంటే ఎంత పెద్ద హీరో సినిమా అయినా జనం లేచిపోతారు. ఇప్పుడు దర్శకుడు కూడా కథనంలో పెద్దగా శ్రద్ధ పెట్టినట్లుగా లేదు. జై (నితిన్) విలువిద్యలో దేశం తరఫున ఆడి ఎన్నో పతకాలు సాధిస్తాడు. మరొక పెద్ద లక్ష్యంపై గురి పెట్టినా, ఏకాగ్రత కుదరదు. మనసుని ఏవో జ్ఞాపకాలు వెంటాడుతూ ఉంటాయి. అక్క స్నేహలత (లయ)తో ముడిపడిన జ్ఞాపకాలే అవి అని కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది. జై చిన్నప్పుడు జరిగిన కొన్ని సంఘటనలతో కుటుంబానికి దూరమవుతుంది స్నేహలత. ఇంకెప్పుడూ పుట్టింటి గడప తొక్కనని శపథం చేసి వెళ్లిపోతుంది. ఆ మాట ప్రకారమే తండ్రి చనిపోయినా, ఇంటి వైపు తిరిగి చూడదు. అక్క విషయంలో చేసిన ఓ చిన్న తప్పు జైని వెంటాడుతూ ఉంటుంది. ఆ తప్పు గురించి చెప్పి, మళ్లీ అక్కకు దగ్గరవ్వాలని తన స్నేహితురాలు చిత్ర (వర్ష బొల్లమ్మ)తో కలిసి బయల్దేరతాడు. తీరా అక్కడకు వెళ్లాక ఆమె తన కుటుంబంతో కలిసి అంబర గొడుగు అటవీ ప్రాంతంలో జరిగే అమ్మవారి జాతరకు వెళ్లినట్టు తెలుస్తుంది. అలాగే ఆమె తన పేరును ఝాన్సీగా మార్చుకున్నట్టు తెలుసుకుంటాడు. దీంతో తన సోదరిని కలిసేందుకు జై కూడా అటవీ ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమవుతాడు. మరోవైపు ఝాన్సీ, ఆమె కుటుంబాన్ని అజర్వాల్ (సౌరభ్ సచ్‌దేవా) ముఠా లక్ష్యంగా చేసుకుంటుంది. మరి జై తన అక్క ఝాన్సీని కలుసుకున్నాడా? అజర్వాల్ ముఠా నుంచి ఝాన్సీ, ఆమె కుటుంబం ఎలా బయట పడింది అనేది చిత్రకథ. అక్కా తమ్ముడి కథతో ముడిపడిన ఓ యాక్షన్ అడ్వెంచర్ సినిమా ఇది. అయితే ఆ బంధం చుట్టూ అల్లుకున్న భావోద్వేగాలు.. అడవిలో హీరో చేసే సాహసాలు రెండూ మెప్పించలేదు. భోపాల్, వైజాగ్ తదితర ప్రదేశాల్లో గతంలో జరిగిన గ్యాస్ లీక్ సంఘటనల్ని గుర్తు చేస్తూ ఆసక్తికరంగానే దర్శకుడు సినిమాని మొదలుపెట్టాడు. ముఖ్యంగా విలన్ పరిచయ సన్నివేశాలు సినిమాలో మరింతగా లీనం చేస్తాయి. ఆ తర్వాత అక్కాతమ్ముళ్లు ఒకరికొకరు దూరమైన తీరు, కుటుంబ నేపథ్యంలోని ఆ సన్నివేశాలు భావోద్వేగాలపై అంచనాల్ని పెంచుతాయి. హీరో అడవి బాట పట్టేవరకూ సినిమా ట్రాక్‌లోనే వెళ్తుంది. ఆ తర్వాత నుంచే గాడి తప్పింది. అడవిలో పాత్రలు చేసే ఆర్తనాదాలు తప్ప, మరే ఇతర భావోద్వేగం ప్రేక్షకుడి హృదయాన్ని తాకవు. తొలి అరగంట తర్వాత సినిమా పూర్తిగా యాక్షన్ అడ్వెంచర్‌గా మలుపు తీసుకుంటుంది. ఝాన్సీకి, ఆమె కుటుంబానికీ రక్షణగా ఉంటూ, వాళ్లని అంబర గొడుగుని దాటించే బాధ్యత హీరోది. 'ఖైదీ' సినిమాని గుర్తుచేసే సందర్భం అది. అలాంటప్పుడు యాక్షన్ డిజైన్ థ్రిల్లింగ్‌గా ఉండాలి. హీరో చేసే సాహసాలు కట్టిపడేయాలి. కానీ, ఈ సినిమాలో అలాంటిదేమీ జరగదు. హీరోయిన్ సప్తమి గౌడ చుట్టూ మలిచిన సన్నివేశాలు కథా గమనాన్ని దెబ్బతీశాయి.

# హరిహర వీరమల్లు ట్రైలర్ అదుర్స్

## 24 గంటల్లో 48 మిలియన్ల వ్యూస్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ మూవీ జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ మూవీ ట్రైలర్ విడుదల కాగా, ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే తెలుగు ట్రైలర్‌కు 48 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇది ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. అంతేకాదు, అన్ని భాషల్లో కలిపి ట్రైలర్‌కు 61.7 మిలియన్ల వ్యూస్ వచ్చాయని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గణాంకాల నేపథ్యంలో చిత్ర బృందం ఒక ఆసక్తికర కామెంట్ చేసింది. 'ఇది సాధారణ రికార్డ్ కాదు, భవిష్యత్తులో వచ్చే సినిమాలన్నింటికీ ఇది ఒక హెచ్చరిక. అంటూ రాసుకొచ్చారు. మరోవైపు ఇది పుష్ప2 రికార్డ్ కూడా బ్రేక్ చేసిందని అంటున్నారు. ఇప్పటి వరకు సౌత్ ఇండియాలో విడుదలైన 24 గంటలలో 44.67 మిలియన్ వ్యూస్ సాధించిన పుష్ప 2 సాధించింది. ఇప్పుడు దానిని హరిహర వీరమల్లు బ్రేక్ చేసింది. కేవలం 23 గంటల్లోనే 47 మిలియన్స్ వ్యూస్ సాధించి పుష్ప2 రికార్డ్ బ్రేక్ చేసిందని అంటున్నారు. ఈ రికార్డులతో పవన్ అభిమానుల ఆనందం అంతా ఇంతా కాదు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా,



బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 17వ శతాబ్దం ముస్లిం పాలన సమయంలో పవన్ కళ్యాణ్ ఓ వీరుడిగా, ప్రజా పరిరక్షణ కోసం పోరాడే పాత్రలో కనిపించనున్నారు. ఇందులో ఆయన పాత్ర శౌర్యం, తెలివి, ధైర్యం మేళవింపుతో ఉంటుందని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది. మొదట దర్శకుడు క్రిష్ ఈ చిత్రాన్ని రూపొందించగా, మధ్యలో కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత మిగిలిన భాగాన్ని రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,